# లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి

◆ కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, జూలై 3: హరిత హారం కింద ప్రతి అధికారికి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో హాల్‌లో వివిధ శాఖల అధి కారులతో సమావేశం నిర్వహించి మాట్లా డారు. మొక్కమొక్కకు ఫీట్ దూరం ఉండేలా చూడాలన్నారు. సర్వే కోసం ఆర్జీలు పెట్టుకున్న వాటిని వెంటనే సర్వే చేసి ఆర్జీదారులకు రిపోర్టు అందజేయాల న్నారు. పట్టణంలోని శాతవాహన కాల నీలో ప్రభుత్వ స్థలం పరిశీలించి పార్కు ఏర్పాటుకు నివేదిక తయారు చేసి అందజే యాలన్నారు. ఊట్కూర్‌లో కృష్ణ జింకల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివే దిక పంపించి రైతులకు నష్టం కలుగకుండా చూస్తామన్నారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు ఫెన్సింగ్, శబ్దాలతో తరిమి వేసే వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలతో ఆర్జీలు స్వీకరించారు.

**అర్హులకే పథకం అమలు చేయాలి**

క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికే రూ.లక్ష పథకం అమలు చేయాలని అద నపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో బీసీ వెల్ఫేర్, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. హరితహారంలో మండలా లకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాల న్నారు. నూతన పంచాయతీల్లో నిర్మిస్తున్న భవన నిర్మాణాలను వేగంగా పూర్తి చేయా లన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి కృష్ణమాచారి, డీపీవో మురళి, నరేందర్, జ్యోతి, ఎంపీడీవోలు పాల్గొ న్నారు. అదేవిధంగా హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించిన వీసీలో కలెక్టర్ శ్రీహర్ష, అద నపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్ అధికారులు

## సీఎంఆర్‌ఎఫ్‌తో మెరుగైన వైద్యం

◆ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, జూలై 3: రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు సీఎంఆర్‌ఎఫ్‌తో మెరుగైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పంచలింగాలకు చెందిన సరస్వతికి మెరుగైన వైద్యం నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.28వేల చెక్కును కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, రామలింగం, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్ టౌన్, జూలై 3: మండలకేంద్రంలోని కేజీబీవీకి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఫ్యాన్లు, తలుపులు వితరణ చేశారు. గతనెల 30న ప్రహరీ నిర్మాణ పనుల ప్రారంభానికి వచ్చినప్పుడు ఎమ్మెల్యే చిట్టెం విద్యార్థినులతో ముచ్చటించిన సందర్భంగా.. తరగతి గదుల్లో ఫ్యాన్లు, డార్మెట్, వాష్‌రూమ్‌కు తలుపులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సోమ వారం పాఠశాలకు 30ఫ్యాన్లు, డోర్లు సమకూర్చి విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పాఠశాలలో ఫ్యాన్లు, డోర్లు ఏర్పాటు చేయ డంతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు.

## జింకల బారినుంచి పంటలను రక్షించాలి

ఊట్కూర్, జూలై 3: జింకల బారినుంచి పంటలను రక్షించాలని పలు వురు రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండలకేంద్రం లోని చెక్‌పోస్టు ప్రధాన రహదారిపై బైఠాయించి రైతులు నిరసన చేప ట్టారు. మండలంలో జింకల బెడద అధికంగా ఉందని, పొలంలో వేసిన కంది, పత్తి మొలకలను జింకల దండు నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతుగా సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎంపీ టీసీ హన్మంతు, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్యగౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. జింకలను తక్షణమే ఫారెస్టు ప్రాంతానికి తరలించి పంటలను రక్షించా లని డిమాండ్ చేశారు. ధర్నాతో వాహనాలు నిలిచి ప్రయాణికులు దాదాపు రెండు గంటలపాటు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసు కున్న తాసీల్దార్ తిరుపతయ్య రైతులకు వద్దకు చేరుకుని కలెక్టరేట్‌కు వెళ్లి సమస్యను కలెక్టర్‌కు వివరిద్దామని కోరడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు ధర్నాను విరమించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరే ట్‌కు చేరుకుని కలెక్టర్ శ్రీహర్షను కలిసి సమస్యను వివరించారు. కార్య క్రమంలో రైతు సంఘం నాయకులు నర్సింహారెడ్డి, వెంకటస్వామి, నర్సి రెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోస్టాఫీసులో ఆధార్ ప్రత్యేక మేళా

నారాయణపేట రూరల్, జూలై 3: జిల్లా కేంద్రంలోని ప్రధాన పోస్టాఫీ సులో మంగళవారం ఆధార్ ప్రత్యేక మేళా నిర్వహించనున్నట్లు ఎస్‌పీవో అలీం తెలిపారు. మొబైల్ నెంబర్‌కు ఆధార్ అనుసంధానం, కొత్తగా ఆధార్ కావాల్సిన వారికి, బాలబాలికల బయోమెట్రిక్ అప్‌డేట్ ఎలాంటి రుసుం లేకుండా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇతరుల బయోమెట్రిక్ అప్డేట్‌కు రూ.25, పేరు, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్, మెయిల్ అడ్రస్‌కు రూ.25మాత్రమే చెల్లించి పోస్టాఫీస్ సేవలను తక్కువ చార్జీలతో పొందవచ్చన్నారు. అలాగే ఆధార్ బ్లాక్‌అండ్‌వైట్ ప్రింట్ రూ.10, కలర్ ప్రింట్‌కు రూ.20 చెల్లించి పొందవచ్చన్నారు.

## ఉన్నతమైన లక్ష్యం ఏర్పర్చుకోవాలి

మక్తల్ అర్బన్, జూలై 3: విద్యార్థులు పాసిటివ్ ఆలోచనలతో ఉన్నతమైన లక్ష్యం ఏర్పర్చుకోవాలని షీటీం ఎస్సై సుధామాధురి అన్నారు. మండలం లోని కర్ని జెడ్పీహెచ్‌ఎస్, అనుగొండలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థిను లకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, చదువుపై శ్రద్ధ వంటి అంశాలపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చదు వును నిర్లక్ష్యం చేయకుండా బాగా చదివి ఉన్నత స్థానాలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో షీటీం పోలీసులు షమీమాబేగం, లయక్, బాలరాజు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తిదారులకు ప్రభుత్వం చేయూత

మక్తల్ టౌన్, జూలై 3: రాష్ట్రంలో కులవృత్తి చేసుకునే వారికి ప్రభుత్వం చేయూత అందించాలనే లక్ష్యంతో త్వరలోనే రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందించనున్నట్లు ఎంపీడీవో శ్రీధర్ అన్నారు. సోమవారం మక్తల్ మండలంలోని భూత్పూర్‌లో బీసీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పరిశీ లన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. అర్హులైన ప్రతిఒక్కరికీ ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా ఆర్థిక సాయాన్ని అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

## ఫిర్యాదులపై స్పందించాలి: ఎస్పీ

నారాయణపేట, జూలై 3: బాధితులు అందించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించాలని ఎస్పీ వెంకటే శ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల విభాగంలో వివిధ ప్రాంతాల నుంచి ఏడుగురు బాధితులు తమ ఆర్జీలు సమర్పించారు. ఆర్జీ లను నేరుగా స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ప్రతి ఆర్జీని పరిశీలించి చట్టప్రకారం వారికి న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. సివిల్ ఫిర్యాదులు కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు.

**సాయిబాబా ఆలయంలో పూజలు**

గురుపౌర్ణమిని పురస్కరించుకొని పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో ఎస్పీ వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు చేశారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా, జిల్లాప్రజలు, పోలీ సులకు అంతామంచి జరగాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

## సేవా పురస్కారంతో సన్మానం

దామరగిద్ద, జూలై 3: మండలంలోని బాపన్‌పల్లి మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ నాయకుడు, సామాజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్‌ను హైదరాబాద్‌లో పండుగసాయన్న సేవా సంస్థ, చైతన్యవేదిక ఆధ్వ ర్యంలో పురస్కారంతోపాటు, మెమెంటో, శాలువాతో ఆదివారం సన్మానం చేశారు. నియోజకవర్గంలో సామాజిక కార్యకర్తగా విశేష సేవలు అందించినందుకు పురస్కారం వరించిందని, దీంతో గ్రామస్తులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## రక్తదానం.. మహాదానం

నారాయణపేట, జూలై 3: రక్తదానం మహాదానమని మున్సిపల్ చైర్‌పర్సన్ గందెఅనసూయ అన్నారు. సోమవారం పట్ట ణంలోని షిరిడీ సాయి హనుమాన్ మందిరం ఆవరణలో స్నేహమిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం విజయవంతమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె రక్తదాన శిబిరం ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో మొత్తం 43 మంది రక్తదానం చేశారు. స్నేహమిత్ర మండలి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్ర మంలో స్నేహమిత్రమండలి సభ్యులు మదన్‌మోహన్ రెడ్డి, బాలాజీరావు, వెంకట్‌రాములు, వెంకటయ్య, సైదప్ప, రమేశ్, తరుణ్‌రామ్, మల్లేశ్, వైద్యులు శివవందర్‌గౌడ్, విశ్వనాథ్, హనుమాన్ టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గందెఅనసూయ

## విద్యార్థుల సంఖ్యను పెంచాలి

నర్వ, జూలై 3: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల హాజరు శాతంతోపాటు విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మా ర్సీలో హెచ్‌ఎం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ సిలబస్‌కు అనుగు ణంగా విద్యాబోధన చేస్తూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిం చాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీనివాసులు, శివ శంకర్, వెంకటేశ్, మల్లేశ్, సీఆర్పీ నర్సింహులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామికి పూజలు

మూసాపేట(అడ్డాకుల), జూలై 3 : మండలంలోని కందూరు రామలింగేశ్వరస్వామికి సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం కల్ప వృక్షాల నీడలో కూర్చొని సేదతీరారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, పాలకమండలి సభ్యులు చంద్ర మౌళి యాదవ్, నక్క రమేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

## పాటుకాల్వలు పరిశీలన

కోస్గి, జూలై 3: పట్టణంలోని బృందావన్ కాలనీలో పాటుకాలువ లను ఇరిగేషన్ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఇరిగేషన్ ఈఈ జోసెఫ్ బర్గ్ పాలబావి పరివాహక ప్రాంతంలో పాటుకాల్వలను పరిశీలించారు. కాల్వలు మూసివే యడంతోనే కాలనీల్లోకి వర్షపునీరు చేరుతుందని, కాల్వలను తీసి వర్షపునీరు డ్రైనేజీల ద్వారా వెళ్లడానికి చేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. మున్సిపల్ అధికారులు సహకరించడంలేదని వారు సహకరిస్తే వెంటనే కాల్వలను తవ్విస్తామన్నారు. కార్యక్ర మంలో ఇరిగేషన్ డీఈ ఆనంద్‌కిశోర్ తదితరులున్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, జూలై 3: జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళా శాలల్లో పలు సబ్జెక్టులలో ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ జిల్లా సమన్వయకర్త దేవసేన సోమ వారం ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, గణితంతోపాటు లైబ్రేరియన్, మేల్‌నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీన పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో డెమో ఉంటుందన్నారు.

## పాఠశాల తనిఖీ

మక్తల్, జూలై 3: మండలంలోని జక్లేర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో వెంక టయ్య సోమవారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల సామ ర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరుశా తాన్ని పెంచాలని స్కూల్ కాంప్లెక్స్ జీహెచ్‌ఎం ప్రకాశ్‌కు సూచించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.25వేలు వితరణ

మరికల్, జూలై 3: మండలకేంద్రంలోని బాలి కల ఉన్నత పాఠశాలలో ప్రహరీ నిర్మాణానికి సోమవారం నర్వ సింగిల్‌విండో మాజీ అధ్య క్షుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి హెచ్‌ఎం మనోరం జనికి రూ.25వేలు వితరణ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. తాను చదివిన పాఠశాల ప్రాంగణ అభివృద్ధికి అడిగిన వెంటనే తన వంతు సాయంగా రూ.25వేలు ఇచ్చానని, మరింత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం హెచ్‌ఎం మనోరంజని, బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం దత్తాత్రే యలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అశోక్‌కుమార్, అనంత్ రెడ్డి, జనార్దన్, గోపి, ఉపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.

## వార్డెన్ వద్దని విద్యార్థుల ధర్నా

నవాబ్‌పేట, జూలై 3 : ఈ వార్డెన్ మాకొద్దు.. కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ పాఠ శాల విద్యార్థులు రోడ్డెక్కారు. కొత్తపల్లి రెసిడెన్షియల్ ఆశ్రమ పాఠశాలలో కొంతకాలంగా విద్యార్థులను అనేక సమస్యలు వేధిస్తున్నా వార్డెన్ పట్టించుకోవడం లేదంటూ చౌడాపూర్ ప్రధాన రోడ్డుపై విద్యార్థులు బైఠాయించి ఆందోళన చేప ట్టారు. సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళన విర మించేది లేదని చెప్పారు. వార్డెన్ మద్యం తాగి, పాఠశాలకు వస్తాడని, ఏ సమస్య చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. అనంతరం కొంత మంది నాయకులు కల్పించుకొని సంబం ధిత అధికారులతో మాట్లాడి, ఆందోళన విరమించారు.

## పీయూ అధ్యాపకురాలికి అభినందన

పాలమూరు, జూలై 3 : పాలమూరు విశ్వవిద్యాలయ ఎంబీఏ బిజినెస్ డెవలప్‌మెంట్ విభాగంలో అధ్యాపకురా లిగా పనిచేస్తున్న కె.నాగసుధకు డాక్టరేట్ పట్టా ప్రకటించిన సందర్భంగా పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్ తన ఛాంబర్‌లో సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏ స్టడీ ఇన్ రిస్క్ రిటర్న్స్ అనాలసిస్ ఆఫ్ సెలెక్ట్ మ్యూచ్‌వల్ ఫండ్స్' అనే అంశంపై ఆచార్య పార్థసారథి పర్యవేక్షణలో ఆరు సంవత్సరాలుగా సుదీర్ఘ పరిశో ధన చేసి ఉస్మానియా విశ్వవిద్యా లయం బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం నుంచి డాక్టరేట్ పొందడం పాలమూరు విశ్వవిద్యాలయానికే గర్వకారణమన్నారు. కార్యక్ర మంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గిరిజ మంగతయారు, ఓఎస్డీ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, పీయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ భూమయ్య, కన్వీనర్ రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్జున్‌కుమార్, జనరల్ సెక్రటరీ సుదర్శన్‌రెడ్డి, అడ్వైజర్ పర్వతాలు, విజయ భాస్కర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ అధ్యాప కులు జావిద్‌మహమ్మద్‌ఖాన్, విజయ్ పాల్గొన్నారు.



నాగసుధను అభినందిస్తున్న పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్